

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

28 సెప్టెంబర్ 2025 పేజీలు : 08


# వేమిరెడ్డి దంపతులది గొప్ప మనసు



- శ్రీవారి సేవకులైన టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ
- బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటా వస్త్రాలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు
- దాతృత్వంపరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుంది
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

టీటీడీ సిబ్బందికి వస్త్ర వితరణ చేసి మరోసారి వేమిరెడ్డి దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి సేవలో పాల్గొంటున్న వేల మంది తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు వస్త్ర బహుకరణ చేశారు. శనివారం ఎంపీ వేమిరెడ్డి దంపతులు.. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చేతుల మీదుగా టీటీడీ సిబ్బంది, వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు, లడ్డూ పోటు వర్కర్స్, కల్యాణ కట్టలో విధులు నిర్వహించే సిబ్బంది, అలాగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న ఇతర విభాగాల సిబ్బందికి వారు వస్త్రాలు అందించారు. తమ సేవలు గుర్తించి ఏటా వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఆయా విభాగాల ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ.. గత ఆరేళ్లుగా టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామి వారికి సేవలు చేసే వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. అందుకే వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు వంటి వివిధ విభాగాల సిబ్బందికి వస్త్ర బహుకరణ చేపట్టామన్నారు. శ్రీవారి ఆలయంలో వివిధ సేవలు చేసే సిబ్బందిని గుర్తించి ఎంతో గొప్ప మనసుతో వస్త్ర బహుకరణ చేపట్టిన వేమిరెడ్డి దంపతులకు టీటీడీ ఛైర్మెన్ బీఆర్ నాయుడు అభినందనలు తెలిపారు. బ్రహ్మోత్సవాలంటే పండుగ వాతావరణమని, ఇలాంటి వాతావరణంలో కొత్త బట్టలు పెట్టడం హర్షణీయమ న్నారు. దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. వేంకటేశ్వరస్వామివారి పట్ల అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉన్న వేమిరెడ్డి దంపతులకు శ్రీవారి ఆశీసులు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం సిబ్బందికి వస్త్ర బహుకరణ నిర్వహించారు. కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# త్రిపురభైరవిగా

## ఇరుకళల పరమేశ్వరి దేవి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం స్థానిక శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఇరుకళల పరమేశ్వరి అమ్మవారు శ్రీ త్రిపుర భైరవి అలంకారంలో భక్తులకు దర్శమిచ్చారు. శ్రీ దేవీ శరన్నవ రాత్రులను పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి అభిషేకం, చండీయాగం, సాయంత్రం

-మిగతా 2లో

# జాబ్ మేళాకు విశేష స్పందన

- 254 మంది యువత హాజరు
- 125 మందికి ఉద్యోగ నియామక పత్రాలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

పొదలకూరు కాకతీయ డిగ్రీ కాలేజీలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సోమిరెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్‌మేళాలో సుమారు 254 మందికి పైగా యువతీ, యువకులు పాల్గొన్నారు. 14 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్‌మేళాలో పాల్గొన్నవారిలో 125 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆఫర్ లెటర్లు అందించారు. స్క్రూట్నీ ప్రక్రియ కొనసాగుతుండడంతో మరికొందరికి అవకాశం లభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన యువతకు పొదలకూరు పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు మస్తాన్‌బాబు, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు ఆఫర్ లెటర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌బాబు మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గ యువత కోసం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో మూడు నెలల క్రితం

-మిగతా 2లో

## కోటంరెడ్డి సీనయ్య..

# నోరు అదుపులో పెట్టుకో

## బొబ్బల శ్రీనివాస్ యాదవ్ ఫైర్



02 పేజీలో

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

**ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో.. 6వ రోజు అవగాహనలో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారంజక పాలన అందిస్తున్నారని టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జీఎస్టీ 2.0 సంస్కరణల వలన కలిగే ప్రయోజనాలపై గత ఐదు రోజుల నుంచి నెల్లూరు నగర ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేతంరెడ్డి వినోద్‌రెడ్డి శనివారం నవాబుపేట ప్రాంతంలో పర్యటించారు. స్థానిక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం నవాబుపేట ప్రాంతంలోని స్థానికులు, వ్యాపారస్తులతో జిఎస్టి 2.0 వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశవ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందన్నారు. జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. దీని ద్వారా ప్రజల పొదుపు పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్‌టీ.. నేడు 2 స్లాబులకు తీసుకురావడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని మోడీకి, సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, ఎంపీ రెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ జీఎస్టీ సంస్కరణల అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నిత్యావసర సరుకులలో 47శాతం వస్తువులను జీఎస్టీ నుంచి మినహాయించడం గొప్ప విషయమన్నారు. జీఎస్‌టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, మంత్రిగా నారాయణను గెలిపించిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గిఫ్ట్ జీఎస్‌టీ 2.0 అని వెల్లడించారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు పొదుపు అవుతుందని పేర్కొన్నారు. మొబైల్స్, టీవీలు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్ వంటి అన్ని వస్తువుల ధరలు తగ్గుదలతో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్‌టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామనీ పెరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఇటుక ఇటుక పేర్చినట్లు దేశ ఆర్థిక రంగ బలోపేతానికి సంస్కరణలు అమలు చేస్తున్న నిజమైన నాయకులు ప్రధాని మోదీ అని చెప్పారు. గతంలో 2 లక్షలు ఆదాయం ఉంటే.. ఆదాయ పన్ను విధించే వారని, కానీ నేడు సంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నా ఇన్కమ్ టాక్స్ లేదన్నారు. ఎంపీ సహకారంతో ఇప్పటికే జిల్లాలో పలు ప్రాజెక్టులకు నిధులు సమకూరా లని మరిన్ని ప్రాజెక్టులు తెచ్చేందుకు ఎంపి వేమిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేస్తూ వందలాది మందికి ట్రై సైకిల్స్ అందించారని, త్వరలోనే విపిఆర్ నేత్ర ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై.కోటేశ్వరరావు, హరిబాబు, జాన్ డేవిడ్, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, కనకేశ్వరరావు, కే.లక్ష్మి నారాయణ, వై.నీరజ్, వసంత్, కుక్క ప్రభాకర్, చైతన్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రిపురభైరవిగా ఇరుకళల పరమేశ్వరి దేవి


*(మొదటి పేజీ తరువాయి)*

శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన పూజలు విశేష రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలను కనులారా అమ్మవారి కరుణాకటాక్షముల కోసం, వీక్షించుట కోసం విచ్చేసిన భక్తులకు అర్చక స్వాములు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ త్రిపురభైరవి అమ్మవారి అలంకారం దేవస్థానం ఆధ్వర్యంలో జరిగింది. చండీయాగం ఉభయకర్తలు గేనేడి వెంకటేశ్వర్లు నాయుడు, సునీతమ్మ, శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన ఉభయకర్తలు కట్టంరెడ్డి ప్రతాప్ రెడ్డి, సుమన్ వ్యవహరించారు. అభిషేకం, పూలంగిసేవ, పల్లకిసేవ ఉభయకర్తలు దరిశి వెంకటసుబ్బారావు, లక్ష్మి వ్యవహరించారు. ఉదయం, సాయంత్రం ప్రసాద వినియోగం, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, నూతన ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ఒట్టూరు సురేంద్రయాదవ్, సభ్యులు పులికొలను చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

*(మొదటి పేజీ తరువాయి)*

మెగా జాబ్‌మేళా నిర్వహించారని, ప్రస్తుతం మెట్ట ప్రాంతమైన పొదలకూరు మీద ప్రత్యేక శ్రద్ధతో ఈ జాబ్ మేళాను ఇక్కడ నిర్వహించడం జరిగిందన్నారు. జాబ్ మేళా ఏర్పాటు కోసం ప్రత్యేక కృషి చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పొదలకూరు ప్రజల తరపున కృతజ్ఞతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పొదలకూరు ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలోని కంపెనీలలో ఏర్పడుతున్న ఖాళీలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ యువతకు అవకాశం కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## కల్పవృక్ష వాహనంపై విహరించిన శ్రీవారు

**వాహన సేవలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడుకొండలస్వామి వాహన సేవలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. స్వామివారు రోజుకోక వాహనంపై తిరుమాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తున్నారు. శనివారం ఉదయం స్వామివారు కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సేవలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు. క్షీరసాగర మదనంలో పాలసముద్రంలో ఉద్భవించిన దివ్యమైన వృక్షం కల్పవృక్షం. కోర్కెలు తీర్చే వాహనంగా భక్తులు విశ్వసిస్తారు. మనిషిలో ఉండే పాపాలు పోయి మంచి కలగాలనే సంకల్పంతో భగవంతుడి వద్దకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో కల్పవృక్ష వాహన సేవను దర్శించుకుంటారు.





# కోటంరెడ్డి సీనయ్య.. నోరు అదుపులో పెట్టుకో

**బొబ్బల శ్రీనివాస్ యాదవ్ ఫైర్**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి బాలకృష్ణ మెప్పుకోసం వైసిపి నాయకులుపై నోరు పరేసుకుంటున్నాడని నెల్లూరు నగర వైసీపీ అధ్యక్షుడు బొబ్బల శ్రీనివాసయాదవ్ విమర్శించారు. శనివారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానటుడు, మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమారుడు, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బావ మరిది అయిన నందమూరి బాలకృష్ణ ఈమధ్య అసెంబ్లీలో మాట్లాడిన తీరు రాష్ట్ర ప్రజలందరూ గమనించారని, ఒక మాజీ ముఖ్యమంత్రిని పట్టుకుని సైకో అనే సంబోధించడం, అలాగే స్వయంకృషితో సినీ రంగంలో గుర్తింపు పొందిన కొణిదెల చిరంజీవి ని అవహేళనగా మాట్లాడడం ప్రజలు గమనించారని పేర్కొన్నారు. సినీ రంగంలో ఎటువంటి వారసత్వం లేకుండా తన స్వయంకృషితో అంచలంచలుగా ఎదిగి టాలీవుడ్ చరిత్రలో నెంబర్ వన్ హీరోగా స్థానం సంపాదించుకున్న చిరంజీవిని అవహేళనగా మాట్లాడిన నీ సంస్కారం గురించి ప్రజలు చీత్కరించుకుంటున్నారు. సినీరంగంలో ఎవరు ఆశీస్సులు అండదండలు లేకుండా ఉన్నత స్థానానికి ఇదిగాడనే కారణంతోనే ఆనాడు సినీ పెద్దలు అందరూ కలిసి ముఖ్యమంత్రితో మాట్లాడమని పంపడం జరిగిందని ఆయన గౌరవానికి ఏమాత్రం తక్కువ కాకుండా ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటికి పిలిచి భోజనం పెట్టి మర్యాద చేసి పంపడం జరిగిందని, అటువంటి దానిని తెలుగుదేశం నాయకులు ఇన్నాళ్లు కప్పికొచ్చి ఆయనను అవమానించారని ఇష్టం వచ్చినట్టు ప్రచారం చేశారు. అదేవిధంగా ఒక మాజీ ముఖ్యమంత్రిని పట్టుకొని ఏమాత్రం గౌరవం లేకుండా సైకో అని బాలకృష్ణ అంటున్నారో అదే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండగా అఖండ సినిమాకు సంబంధించి బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతించిన విషయం మర్చిపోవద్దు. స్వయంగా బాలకృష్ణ కలవాలని అపాయింట్మెంట్ అడిగితే అపాయింట్మెంట్ అవసరం లేదు.. ఆయన ఏది అడిగితే అది చేయండి అని చెప్పిన గొప్ప వ్యక్తిత్వం మా నాయకుడు జగన్మోహన్ రెడ్డిని అన్నారు. బాలకృష్ణ నిర్వహించే బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సంబంధించి గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో బిల్లులు పెండింగ్ పెడితే ఎటువంటి రాజకీయం చూడకుండా హాస్పిటల్‌కి సంబంధించిన మొత్తం బిల్లులు చెల్లించిన ముఖ్యమంత్రి బాలకృష్ణ సైకో అని పిలిచిన అదే జగన్మోహన్‌రెడ్డి గతంలో బాలకృష్ణ ఇంట్లో కాల్పులు జరిగితే రాజకీయం చేయకుండా బాలకృష్ణని కాపాడిన ముఖ్యమంత్రి మీరు సైకో అని పిలిచిన అదే వైయస్.జగన్మోహన్ రెడ్డి తండ్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి ఇవన్నీ మర్చిపోయి ఇంత దిగజారి మాట్లాడడం నందమూరి బాలకృష్ణకే చెల్లిందన్నారు. విషయాలన్నీ మర్చిపోయి ఈ జిల్లాలో నుడా చైర్మన్‌గా ఉన్న కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇష్టమొచ్చిన రీతిలో మా నాయకులను సంబోధిస్తూ మాట్లాడడం పద్ధతి కాదన్నారు. కోటంరెడ్డి సీనయ్య తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. సీనయ్య నువ్వు ఒక ఉన్నత స్థానంలో ఉన్నావు ఎలా మాట్లాడాలో నేర్చుకో ముందు నీ స్థాయిని మించి ఎవరిని పడితే వారిని ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడుతున్నావు. నీ స్థాయికి నువ్వు కాకాని గోవర్ధన్ రెడ్డి, పేర్ని నానిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడే కోటంరెడ్డి శ్రీనయ్య మా నాయకుల గురించి మాట్లాడే ముందు మూడుసార్లు శాసనసభ్యులు గెలిచిన బాలకృష్ణ ఎలా మాట్లాడారు ఒకసారి చూసుకుంటే మంచిదని హితవు చెప్తున్నాను. కోటంరెడ్డి సీనయ్య నువ్వు కూడా ఒక మాజీ ముఖ్యమంత్రిని పట్టుకొని సైకో అని మాట్లాడుతున్నావ్ నువ్వెంత, నీ స్థాయి ఎంతో తెలుసుకొని మాట్లాడాలన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా మంత్రి నారాయణ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సంతపేట మార్కెట్ వ్యాపారులకు మంత్రి నారాయణ అండగా నిలిచారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారిని అక్కున చేర్చుకున్నారు. ఆర్థిక భరోసా కల్పించారు. అసెంబ్లీ సమావేశాలలో ఆయన బిజీగా ఉన్నప్పటికీ తనకు టిడిపి నేతలు ఇచ్చిన సమాచారంతో క్లాత్ మార్కెట్ వ్యాపారులకు చేయూతనందించా నున్నారు. సంతపేట మార్కెట్‌లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే మంత్రి నారాయణ సంబంధిత అధికారులను, టిడిపి నేతలను అలర్ట్ చేశారు.. వారు ఘటన స్థలానికి చేరుకుని స్థానిక టిడిపి నాయకులకు సాయంతో మంటలను అదుపుచేశారు. అయితే ఈ ప్రమాదంలో దాదాపు 8 షాపులు అగ్నికి ఆహుతిఅవ్వగా వారికి 50వేలు లెక్కన ఆర్థిక సాయం ప్రకటించారు. అదే స్వల్పంగా దెబ్బతిన్న మరో 12 షాపులకు 25వేల రూపాయల లెక్కన, పొగలతో బీటలు వచ్చిన మరో 30 షాపులకు పదివేల రూపాయలు లెక్కన మంత్రి నారాయణ ప్రకటించారు. యుద్ధ ప్రాతిపదికన కపిర శ్రీనివాసులు స్థానిక టిడిపి నాయకుల సాయంతో మరో లక్ష రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. వారికి ముందుగా బియ్యం బస్తాలు, దుస్తులను



శనివారం అందజేశారు. బాధితులుమంత్రి నారాయణకు స్థానిక టిడిపి నేతలకు ధన్యవాదాలు తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో తమను ఆదుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, సంతపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ దశరథ రామయ్య, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాకీ వేధింపులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఓ ప్రవేటు ఫైనాన్స్‌కంపెనీలో రుణం తీసుకున్న వ్యక్తి సక్రమంగా అప్పు వాయిదాలు చెల్లించడంలేదని వేధించడంతో ఆ వ్యక్తి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మకూరుహత్యాయత్నం చేసి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆయన శుక్రవారం మధ్యాహ్నం పురుగులమందు త్రాగగా గమనించిన కుటుంబసభ్యులు స్థానిక ఓ ప్రవేటు హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్సపొందుతున్నాడు. పరిస్థితి విషమంగానే ఉందంటున్నారు. గ్రామస్థుల, ఇరుగుపొరుగువారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని నరసాపురంకు చెందిన మొలబంటి మాలకొండయ్య(45) అనే వ్యక్తిగా బైపాస్‌రోడ్డువద్ద ఉన్న ఒక ప్రవేటు ఫైనాన్స్‌కంపెనీలో నాలుగేళ్ళ క్రితం ఆరులక్షల రూపాయల రుణం తీసుకున్నాడు. క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తుండేవాడని, ఆర్థిక ఇబ్బందులతో నాలుగునెలలనుండి చెల్లించలేదని, దాంతా కంపెనీ ప్రతినిధులు తీవ్ర వత్తిడి తేవడంతోపాటు ఇంటిని స్వాధీనం చేసుకుంటా మంటూ ఇంటికి నోటీసు కూడా అంటించారని, దాంతో మాలకొండయ్య తీవ్ర మానసికవేదనకు గురై మనస్థాపంతో పురుగులమందు త్రాగాడని గ్రామస్థులు తెలిపారు. మాలకొండయ్య పరిస్థితి విషమంగానే ఉందని, మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తీసుకెళ్ళమని వైద్యులు తెలిపారని కూడా చెబుతున్నారు. ఈవిషయమై సోషల్‌మీడియాలో సమాచారం తెలుసుకున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా స్పందించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. స్థానిక సిఐ గంగాధర్, ఎస్ఐలు విచారిస్తున్నారు.

- అటకెక్కిన విచారణ
- పట్టించుకోని అధికారులు
- కోట్లవిలువగల భూమికబ్జా

## శాంతినగర్‌లో ఆక్రమణలజోరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఆక్రమణకు అడ్డుఆపూ లేకుండా ఉంది. రోడ్డు, తిప్ప, వాగు పోరంబోకు స్థలాలు యధేచ్ఛగా ఆక్రమించుకొని పెద్దపెద్ద నిర్మాణాలు చేయడం తెల్సిందే. కాగా మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌వద్ద నాలుగేళ్ళుగా యధేచ్ఛగా ఆక్రమణల పర్వం సాగుతుండగా అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు అధికారులే ఆక్రమణదారులకు అండగా ఉన్నారన్న ప్రచారం సాగుతుండేది. ఇటీవల అక్కడ షాపింగ్‌కాంప్లెక్స్‌లు కూడా వెలిశాయి. కాగా 2022లో ఈ ఆక్రమణల పర్వంగురించి మేజర్‌న్యూస్ ప్రచురించగా అప్పటి ఆర్డీవో చైత్రవర్షిణి స్పందించి 20మంది సిబ్బందిని నియమించి సర్వేచేయించి నివేదికలు తెప్పించారు. అక్కడ గతంలో 116 ప్లాట్లతో పభుత్వం లేఅవుట్ వేసి దాదాపు 70మందికి పట్టాలిచ్చారని చెబుతుండేవారు. లేఅవుట్‌కు ఆవల కూడా స్థలాలుండేవి. కాగా 12మంది మున్సిపల్ సిబ్బంది శాంతనగర్ లేఅవుట్‌కు ఆవల స్థలాలు ఆక్రమించుకొని చిన్నపాటి రేకుల ఇళ్ళు నిర్మించారు. వారిలో ఒక్కరు మాత్రమే అర్హులని, మిగతా వారు పట్టాలిచ్చేందుకు కూడా అర్హులు కాదంటూ ఆర్డీవో నిర్ధారించగా తహశిల్దారు వారికి నోటీసులు కూడా ఇచ్చారు. అయినా వారు ఖాతరు చేయకపోగా వాటిని తొలగించే చర్యలు చేపట్టలేదు. మరికొందరు నాటి అధికారనేతల సహకారంతో స్థలాలను ఆక్రమించుకున్నారు. కొందరైతే రెండేసి, మూడేసి స్థలాలు కూడా ఆక్రమించుకున్నారని, కొందరు విక్రయించారని పలవురు చెబుతుంటారు. ఈవిషయమై అధికారుల దృష్టికి వెళ్ళినా పట్టించుకోలేదని పలువురు చర్చించుకుంటుండగా అధికారులు విచారణ జరిపినా ఎలాంటి చర్యలు లేవు.. కోట్లాదిరూపాయల విలువగల ప్రభుత్వ స్థలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా, అదీగాక మున్సిపల్, రెవిన్యూ, హౌసింగ్ సిబ్బంది ఆక్రమించుకున్నా, నిర్మాణాలు సాగించినా బినామిపేర్లు అని ప్రచారం జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకుండా మౌనం దాల్చారు. ఇంతగా విచ్చలవిడి ఆక్రమణలపట్ల అధికారయంత్రాంగం స్పందించకపోవడం పలు సందేహాలకు తావిచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇంతటి దోపిడీ వ్యవహారం ఆత్మకూరులో సాగుతుందని, మరెక్కడా ఇలాంటి విచ్చలవిడి పరిస్థితి ఉండబోదని ,నాటి ప్రభుత్వంలోని వారే విపరీతంగా ఆక్రమించుకోవడం, అత్యంత విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఖచ్చితంగా వ్యవహరించే ఆత్మకూరు ఆర్డీవో స్పందించి సమగ్రంగా విచారణ,సర్వే చేయిస్తే వాస్తవాలన్నీ వెల్లడికాగలవని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. మరి చర్యలకు పూనుకుంటారేమో చూడాల్సి ఉంది.

## జీఎస్టీ 2.0 ను సద్వినియోగం చేసుకోవాలి : జేసీ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టి 2.0ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వరకు జీఎస్టి. 2.0పై కమర్షియల్ టాక్సెస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలలో అవగాహన పెంపొందించే విధంగా ర్యాలీని ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ ఫలాలను ప్రజలు, వ్యాపారవేత్తలు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. జీఎస్టీ తగ్గుదల వలన కొన్ని నిత్యాసర వస్తువులు మరియు వైద్య సేవలో మందులు విలువలు తగ్గుతాయని ఆయన తెలిపారు. ఈ తగ్గుదల వలన సేవింగ్స్




ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు పడ్డారు. సుమారుగా ఆంధ్రప్రదేశ్లో 8000 కోట్ల రూపాయలు మేరా లబ్ధి చేకూరాలని ఉందని ఆయన అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గుతల వలన చాలా వస్తువులపై విలువలు తగ్గనున్నాయని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీమహాలక్ష్మిదేవిగా శ్రీఅన్నపూర్ణాదేవి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజైన శనివారం కోలాహలంగా వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శివకుమార్‌శర్మ(శివయ్యస్వామి) ఆధ్వర్యంలో అమ్మవారికి పీఠార్చనపూర్వక సామూహిక లలితాసహస్రనామ కుంకుమార్చనను, శ్రీదేవిస్థోత్ర పారాయణం తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికంగా పాల్గొనగా మహిళా భక్తులు మరింతగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు మేళ్ళచెరువు సంతోష్‌కుమార్‌స్వామి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం నేడు ఆదివారం నిర్వహించబడుతుందని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంపీపీ అధ్యక్షులు జరిగే సమావేశంలో అన్ని మండల శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చిస్తారని తెలిపారు. అధ్యక్షుని అనుమతితో ఇతర అంశాలపై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవునా మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి నివేదికలతో సమావేశంకు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## సీనియర్ పాత్రికేయుడు ఆకస్మిక మృతి



**కావలి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం గుడ్లదొన్న కలిగిరి మండల గ్రామంలో అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి జర్నలిస్టులు, ఉదయగిరి కావలి నియోజకవర్గం ప్రజలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. తను ఈనాడులో చాలా సంవత్సరాలు పాత్రికేయులుగా పనిచేశారు. పనిచేయుచున్నప్పుడు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకొచ్చి సమాజానికి ఉపయోగపడే వార్తలు రాసి అనేక సమస్యలు అధికారులకు ప్రజలకు మధ్య వారిదిగా పనిచేసి పరిష్కరించడం కూడా జరిగింది. తను రాసిన వార్త పేద ప్రజలకైతే మీ సమాజానికి పాటుపడే విధంగా ఉన్నాయి. జర్నలిస్టులు నైతిక విలువలు కలిగి నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన మంచి వ్యక్తి ఇలా మృతి చెందడం చాలా బాధాకరమని, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు గాదం శెట్టి శేఖర్ బాబు, నెల్లూరు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జడ్పీలో కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో 8 మందికి జూనియర్ సహాయకులుగా, ఇద్దరికీ టైపిస్ట్‌గా కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్పిటిసి సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధాకారి జె.మోహన్‌రావు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాలనాధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నక్ష ప్రోగ్రాంపై ప్రజలకు అవగాహన కల్పించండి : నందన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆధ్వర్యంలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నక్ష కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నక్ష కార్యక్రమం ద్వారా నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో చేపడుతున్న సర్వే ప్రోగ్రాంలో వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, అడ్మిన్ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు సంయుక్తంగా పాల్గొని సమన్వయంతో ప్రాజెక్టులో సూచించిన అన్ని అంశాలను అమలులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. నక్ష ప్రోగ్రాం ఆవశ్యకతను ప్రజలందరికీ అవగాహన కల్పించాలని, ప్రజలందరూ సర్వేకు సహకరించే విధంగా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన సమయంలోపు నక్ష ప్రోగ్రామ్‌ను పూర్తి చేసి, నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి అసెస్మెంట్‌ను జియో ట్యాగింగ్ చేసి ఆయా జియోగ్రాఫికల్ వివరాలను పూర్తిస్థాయిలో ఆన్లైన్ ద్వారా డేటాను సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, వార్డు సచివాలయ ప్లానింగ్ కో ఆర్డినేషన్ టీం, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేణుగోపాలునిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వేంకటేశ్వరుడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా తిరుమల నగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు రుక్మిణి సత్యభామ సమేతుడై శ్రీ వేణుగోపాలునిఅలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు కొండ గరుడయ్యా వారి కుమారులు కోడళ్ళు మనుమలు మనుమరాళ్లు కొండ రామచంద్రయ్య కుమారులు కోడళ్ళు మనుమలు మనుమరాళ్లు ఉభయ దాతలుగా వ్యవహరించారు స్వామివారికి ఉదయాన్నే నవ కలిశా పంచామృతాభిషేకములు అలాగే అమ్మవారి కూడా అభిషేక పూజారికాలు జరిపించారు మహా నివేదన సమర్పించారు. సాయంత్రం స్వామివారు ముత్యపు పందిరిలో వేణుగోపాల అలంకారంలో మాడవీధులలో మాడవీధులలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఉభయ దాతలు అందజేసిన స్వామివారి పూజా సామాగ్రితో ప్రత్యేక కార్యక్రమాలను జరిపించారు. అలాగే కార్యక్రమాల్లో భాగంగా కోలాట ప్రదర్శన భక్తులను ఆకర్షించింది. ఈ కార్యక్రమాలను తిరుమలాచార్యులు నరసింహాచార్యులు కుమారాచార్యులు నిర్వహించగా ఆలయ ధర్మకర్త కాషా రాఘవరెడ్డి కాసా రవీంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కొండా వెంకటేశ్వర్లు దంపతులు కొండా రమణాజీ దంపతులు కొండా వెంకట ప్రసాద్ దంపతులు దంపతులు కొండ శ్రీనివాస్ దంపతులు కొండ కళ్యాణ్ చక్రవర్తి దంపతులు కొండ వెంకటేశ్వర బాబు దంపతులు కొండ రామచంద్రరావు దంపతులు పట్టణంలోని అన్ని పార్టీల ప్రముఖ నాయకులు తదితరులు ఉన్నారు.

# 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని శనివారం నాడు 2వ డివిజన్ పెద్ద చెరుకూరు లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ వి శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించారు. సమన్వయ చర్యలు, డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణకు బలమైన అడుగులు వేయాలని తెలియజేశారు. అలాగే ఆరోగ్య, శిశు అభివృద్ధి, విద్యా గ్రామీణ అభివృద్ధి, విభాగాల మధ్య కలిసికట్టుగా పోషణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామాలలో ప్రజలకు అవగాహన కలుగుతుంది. అదేవిధంగా పోస్టర్లు, బ్యానర్లు ర్యాలీల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం చేయడం వలన గ్రామాలలో ప్రజలకు అవగాహన కలుగుతుంది. అలాగే గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు తీసుకోవాల్సిన పోషణ ఆరోగ్యం గురించి తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాలలో లబ్ధిదారుల వివరాలు పోషణ కార్యక్రమాలు పోషణ టేకర్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కే.పెంచలమ్మ, పుష్పలత, సుభాషిని, విలాసిని, సుభాన్ బి, అంగన్వాడి హెల్పర్లు విజయ ఆశ వర్కర్లు ప్రశాంతి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఈసిసిఈ డే సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు దసరా వేషాలు వేయించి వేడుకలు నిర్వహించారు.



# అల్లిపురంలో వైద్య శిబిరం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశముల మేరకు నగరపాలక సంస్థ పరిధిలోని అల్లిపురం నందు గల ఆంధ్ర ప్రదేశ్ టిడ్కో గృహ సముదాయం నందు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 అంగీకార్ 2025పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. సదరు అవగాహన కార్యక్రమంలో అల్లిపురం ఆంధ్ర ప్రదేశ్ టిడ్కో గృహ సముదాయను నందు నివసించు లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చెట్లను నాటుట, గృహ సముదాయంలో నివసించు వారికి మెడికల్ క్యాంపు నిర్వహించారు. సదరు కార్యక్రమంకు సంబంధించి లబ్ధిదారులు అవగాహన చేసుకొనుటకు గాను దోర్నాల హరిబాబు బృందం యాంకరింగ్ కార్యక్రమం నిర్వహించారు. సదరు కార్యక్రమంలో టిడ్కో గృహ సముదాయం నందు నివసించు లబ్ధిదారుల నుండి గృహ సముదాయంకు సంబంధించిన సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, నగర పాలక సంస్థ టిడ్కో హౌసింగ్ ఫర్ అల్ సిబ్బంది, సచివాలయ పరిపాలన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్ గ్రామసభ కార్యక్రమాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు అవసరమైన గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి తెలిపారు గ్రామ సభల వివరాలు 30వ తేదీ నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తారు 30వ తేదీ రావిపాడు ఒకటవ తేదీ ఊటుకూరు నల్లగొండ్ల గుండెమడగల మూడవ తేదీ బుక్కాపురం నాలుగవ తేదీ కాటేపల్లి ఏడవ తేదీ ఏ కిష్టపురం చాకలికొండ శంఖవరం నందిగుంట 8వ తేదీ వింజమూరు జనార్దనపురం పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ గ్రామసభల్లో ఉపాధి శ్రామికులు ఏమైనా అభ్యంతరాలను సందేహాలను తెలియజేయవచ్చని ఆయన తెలిపారు.

## కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసిన వెటర్నరీ డాక్టర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్ ఆధ్వర్యంలో స్థానిక 24వ డివిజన్ కనుపర్తిపాడు, 33వ డివిజన్ పొదలకూరు రోడ్డు, చిల్డ్రన్స్ పార్కు, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంతాలలో 83 కోతులను శనివారం పట్టుకొని జిల్లా సరిహద్దు సమీపంలోని బద్వేలు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు తెలియజేశారు. అదేవిధంగా ఆయా ప్రాంతాలలో 10 వీధి కుక్కలను పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఏబీసీ కేంద్రానికి తరలించి శస్త్ర చికిత్స చేసినట్లు వెటర్నరీ డాక్టర్ తెలియజేశారు.

## గిరిజన ఇళ్ళకు కనీస వసతులు కల్పించాలి

- బీజేపీ సీనియర్ నేత మిడతల రమేష్ విజ్ఞప్తి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలం పులికల్లు గిరిజన కాలనీలో అసంపూర్తిగా ఉన్న పక్కా ఇళ్ల నిర్మాణాల్లో కనీస వసతులు కల్పించాలని బీజేపీ సీనియర్ నేత మిడతల రమేష్ హౌసింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పులికల్లు గిరిజన కాలనీ లో అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ.. కొన్ని ఇళ్లు గోడల వరకు, మరికొన్ని స్లాబ్ లు వేసి వదిలేశారన్నారు. గిరిజనులకు నివసించే వసతి లేక విధిలేని పరిస్థితిలో అసంపూర్తి ఇళ్ల గోడల పై రేకులను స్లాబ్‌గా వేసుకొని జీవనం సాగిస్తున్నారని. ఇళ్ళకు తలుపులు లేవని, బాత్రూం నీటి వసతి లేకుండా ఆ గృహాలలోనే కొన్ని గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయని వివరించారు. ఇంకా 40 గృహాల వరకు నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను ఆదేశించి ఆ గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలని, విజిలెన్స్ విచారణ పేరుతో కాలయాపన చేయకుండా పులికల్లు గిరిజన గృహాలకు బిల్లులు చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అదనంగా ఇస్తున్న రూ.75వేల రూపాయలను ఈ గిరిజన గృహాలకు తక్షణం విడుదల చేయాలన్నారు. హౌసింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా గిరిజనుల హక్కులు తక్షణమే కాపాడాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కనీస స్పందన లేకుండా గిరిజనుల పట్ల నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తే నిరవధిక దీక్షకు సిద్ధమని పేర్కొన్నారు.

# విజ్ఞాన్‌లో ఉత్సాహంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ● ముఖ్యఅతిథిగా ఆర్ఐఓ వరప్రసాద్ రావు





**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** విజ్ఞాన్ జూనియర్ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 25 వసంతాల వేడుక (సిల్వర్ జూబ్లీ)ను శనివారం స్థానిక బోగోలు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఆర్ఐఓ వరప్రసాద్‌రావు, పొదలకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, శాస్త్రవేత్త ప్రసన్న రాజేష్, టిటిడి విజిలెన్స్ రిటైర్డ్ డీఎస్పీ తోట ప్రభాకర్‌గౌడ్, సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజర్ వాసిపల్లి శివారెడ్డి, హాజరయ్యారు. కాలేజీ కరస్పాండెంట్ మూలంరెడ్డి సుధాకర్‌రెడ్డి, యాజమాన్యం గువ్వల నారాయణ రెడ్డి, ఎం.సుబ్బారెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి, ఎన్‌వి రెడ్డి, అన్నం సుబ్బారావు, అకడమిక్ ఇన్చార్జ్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ. చంద్రశేఖర్ తో కలిసి వారు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం 25 వసంతాల సిల్వర్ జూబ్లీ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ విద్యార్థులకు అవసరమైన సలహాలను అందిస్తూ తమ లక్ష్య సాధనకు కృషిచేసే విధంగా దిశానిర్దేశం చేయడంలో సీనియర్ విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు. చదువుతోపాటు, ఆటపాటలు, క్రమ శిక్షణ, తీపి జ్ఞాపకాలతో జీవితంలో ముందుకు పోవాలని సూచించారు. చదువు కంటే సంస్కారం ముఖ్యమని, తల్లిదండ్రులు చదువుల విషయంలో అబ్బాయిలు, అమ్మాయిలంటూ వ్యత్యాసం చూపకూడదన్నారు. బాల్యం నుంచి ఉద్యోగం వచ్చే వరకు వివిధ వ్యక్తుల, ప్రముఖుల కెరీర్‌లో ముఖ్య సంఘటనలు విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఎంపీసీలో 467 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన డి.నిత్య కృతిక, 466 మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించిన తస్లీమా, సీఈసీ మండల ప్రథమ ర్యాంక్ సాధించిన నందినిలకు జ్ఞాపికలను, నగదు బహుమతులను అందజేశారు. స్వర్గీయ మూలంరెడ్డి శేషారెడ్డి జ్ఞాపకార్థం తెలుగులో 99 మార్కులు వచ్చిన విద్యార్థులకు తెలుగు ప్రతిభా పురస్కారంతోపాటు, బహుమతులను అందజేశారు.

విద్యార్థులు మంచి మానవీయ సంబంధాలకు ఇందోక పరిచయక వేదిక అని అన్నారు. విద్యార్థుల మధ్య సహృద్భావ వాతావరణం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. మధ్యాహ్నం నుంచి విద్యార్థులు పలు సినీ గీతాలకు, జానపద గేయాలకు వేసిన డాన్సులు, స్కిట్లు అందర్నీ అల్లరించాయి. ఈ కార్యక్రమం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### దేశంలో మహిళల ఆరోగ్య భద్రత కోసం

# స్వస్త నారీ-సశక్తి పరివార్ అభియాన్

- ప్రత్యేక వైద్య శిబిరంను సద్వినియోగ పరుచుకోండి
- డీపీఎంఓ హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ రమేష్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారతదేశంలోని మహిళల ఆరోగ్య భద్రత కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టితో స్వస్త నారి - సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని డిపియంఓ డాక్టర్ రమేష్ అన్నారు. శనివారం నాడు వైయస్సార్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రధానంగా మహిళలు, పిల్లలు, కిశోర బాలికలలో వచ్చే క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధులను త్వరితగతిన గుర్తించి తద్వారా నివారణ సాధ్యమని అన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించుటకు అనీమియా, క్షయ, సికిల్ సెల్ అనీమియా లాంటి వాటిని నివారించడం సాధ్యమని, గర్భిణీ స్త్రీల ప్రసూతి పరీక్షలు, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు కౌమారదశ బాలికలకు రుతు క్రమంలో వచ్చే సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా గుర్తించి అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా విరిగిన ప్రచారం కల్పించాలని, ప్రతి గర్భిణీ స్త్రీ, మాత శిశు సంరక్షణ కార్డులు విధిగా అందించే లక్ష్యంతో అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పని చేయాలని కోరారు. యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పఠాన్ ఇమ్రాన్‌ఖాన్ మాట్లాడుతూ.. మహిళలకు అన్ని రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తిస్తామన్నారు. నెల్లూరు అర్బన్, రూరల్ సిడిపిఓ టి.అరుణ మాట్లాడుతూ.. ఈ శిబిరంలో ప్రత్యేకంగా మహిళలకు పలురకాల వైద్య పరీక్షలు చేసి, మందులను ఉచితముగా అందిస్తున్నామని, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ కొండాపురం వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి గుడిలో ఆయుష్ క్యాంప్



**నెల్లూర్ సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లురులోని అమ్మవారు. శ్రీ శ్రీ రాజ రాజేశ్వరి గుడిలో జరిగిన మెగా మెడికల్ క్యాంపులో ఇనమడుగు హెూమియో వైద్యులు డా కరుణాకర్ మూడు రోజులపాటు హెూమియోవైద్య సేవలు అందించారు. అలానె స్వస్త్ నారి ససక్త్ నారిపరివార్ కార్యక్రమంను కూడా నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు రోజుకి వందమంది మహిళలకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పిస్తు వారి ఆరోగ్యసమస్యలకు తగిన హెూమియోమందులను ఉచితంగా పంచినారు స్త్రీ ఆరోగ్యం ఏంత ప్రాముఖ్యమో కుటుంబలో వివరిస్తు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఏలా ప్రీపెర్ చెసుకోవాలో వివరించారు. అమ్మవారిగుడిలో మూడు రోజులపాటు వైద్యసేవలను అందించడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ఈ క్యాంపులో రామక్రిష్ణ ఎంఎన్ఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ డాక్టర్ సరళ హెప్సిబా పర్యవేక్షించారు

## శ్రీలలితాదేవిగా జ్వాలాముఖిఅమ్మవారు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఉత్తరబలిజవీధిలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆరవరోజు శనివారం ఉదయం 6గంటలకే మంగళవాయిద్యాలతో తోరబంధన, గణపతిపూజా, పుణ్యాహవచనం, అఖండదీపారాధన, జ్వాలాముఖి అమ్మవారి మంగళస్నానం, విశేష అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవిఖడ్గమాల విశేషపూజలు, మహిళలతో పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని శ్రీ లలితాదేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తలుగా కొలగాని మస్తానయ్య-లక్ష్మి, నలిశెట్టి వెంకటమహేష్-వెంకటసుభాషిణి, చిల్లర యశ్వంత్-కల్పన, పెట్టే సాయిసాగర్-పుష్ప, ఆదిత్య, మోక్షశ్రీ, మన్విత్‌లు వ్యవహరించారు. ఉభయకర్తల ఇంటివద్ద నుండి భాజాభజంత్రీలు, బాణాసంచాలతో ఊరేగింపుగా ఉభయాన్ని ఆలయానికి చేర్చారు. ఆలయ ప్రధానఅర్చకులు పి.శివకుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పర్యవేక్షించారు.

## నారాయణ అవుట్ రీచ్ క్లినిక్ ప్రారంభం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు రాంనగర్ సెంటర్లో నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అవుట్ రీచ్ క్లినిక్‌ను శనివారం పొదలకూరు సీఐ ఏ.శివరామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కార్పొరేట్ వైద్యం కోసం నెల్లూరుకు రావాల్సిన అవసరం లేదని జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్ వైద్యులు పొదలకూరులోని నారాయణ అవుట్ రీచ్ క్లినిక్‌లో అందుబాటులో ఉంటారని తెలిపారు. పొదలకూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ నారాయణ అవుట్ రీచ్ ఈ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలిరోజు ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నారాయణ అడిషనల్ మెడికల్ సూపరింటెంట్ దొరసానమ్మ, ఆపరేషన్ హెడ్ రామారావు, నారాయణ హాస్పిటల్ ఏజీఎం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి సభాపతికి జరిగిన అవమానాన్ని నిరసిస్తూ మండలిలో నిరసన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ శాసనమండలి ఆవరణలో శాసనమండలి సభాపతికి ప్రభుత్వం కనీస ప్రోటోకాల్ పాటించకుండా అవమానించడాన్ని నిరసిస్తూ శనివారం వైఎస్ఆర్సిపి మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీలతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మెడలో నల్ల కండువాలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సభాపతికి జరిగిన అవమానం మొత్తం శాసనసభకే జరిగిందంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. శాసనమండలి సభాపతికి కనీస ప్రోటోకాల్ పాటించకపోవడం. సభ మర్యాదలను ధిక్కరించడమే అన్నారు. సభామర్యాదలను మంటగలిపిన కూటమి ప్రభుత్వం దీనిపై వివరణ ఇచ్చి తక్షణమే సభాపతికి క్షమాపణలు చెప్పాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సర్వమహిళల ఆరోగ్య ఆశయం..

# రాష్ట్రీయపోషణమా లక్ష్యం : సీడీపీఓ పి.సునీలత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో సకలమహిళల ఆరోగ్యం ఆశయంగా ప్రభుత్వం రాష్ట్రీయపోషణమా కార్యక్రమాన్ని రూపొందించగా తాము గ్రామగ్రామాన, వాడవాడలా అమలు చేస్తున్నమని, అవగాహన కల్పిస్తున్నామని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా శనివారం ఆత్మకూరు మండలం బట్టేపాడులో సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సుఐకు సునీలత అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సునీలత మాట్లాడుతూ.. బాలికలు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు తగినంతగా పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. స్థూలకాయం నివారణ, బాల్యదశ సంరక్షణ, విద్య, శిశు మరియు చిన్నపిల్లల అలవాట్లు, పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం తదితర అంశాలపై సిడిపివో అవగాహన కల్పించారు. జిల్లా స్త్రీశిశుసంక్షేమశాఖ పి.డి బి.హేనాసుజన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఊబకాయం సాధారణ ప్రమాదంగా మారిందని, అందులో బాల్యఊబకాయం అనేది తీవ్రసమస్యగా ఉందని, కొద్ది సంవత్సరాల్లోనే చిన్నారుల ఊబకాయం సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు, వారి పిల్లల ఆహారపు అలవాట్లతోపాటు రోజువారీ దినచర్య, శారీరకశ్రమ, నిద్ర వంటి విషయాల్లో శ్రద్ధ వహించాలని ఆమె తెలిపారు. పిల్లల్లో మంచి ఆహారపుఅలవాట్లను ప్రోత్సహించాలని, జంక్‌ఫుడ్స్‌కు దూరంగా ఉంచాలని, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలని, పిల్లలను అతిగా తిననివ్వరాదని, తినేటపుడు సెల్‌ఫోన్లు, టివిలకు దూరంగా ఉంచాలని ఆమె సూచించారు. పోషణమాసోత్సవాల ద్వారా అందరూ అవగాహన పెంపొందించుకోవాలని, తమ బిడ్డలకు సరైన మార్గంలో శక్తివంతమైన పోషణను అందించాలని సునీలత సూచించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను ఆమె తిలకించి వాటిని గురించి అందరికీ వివరించారు.



## ఆరోగ్యపరిరక్షణకు పౌష్టికాహార అవగాహన ఆవశ్యకం

మహిళలు, గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యపరిరక్షణకు, రక్తహీనతకు గురికుండా ఉండేందుకు తగింతగా పౌష్టికాహరం తీసుకోవాలని యునాని వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్‌రజాక్ కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహరంతోపాటు తమకు అందుబాటులో లబించేలా పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తల ఆరోగ్య సలహాలను పాటించాలని, అవసమైన వైద్యపరిక్షలు సకాలంలో చేయించుకోవాలని అబ్దుల్‌రజాక్ కోరారు. అనంతరం పలువురు చిన్నారులకు పౌష్టికాహరాన్ని సిడిపివో అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజ డి.శ్రీదేవి పోషణ్‌మా కార్యక్రమం గురించి ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, విజయరాణి, వరలక్ష్మి, తిరుపతమ్మ, కేశవరత్నమ్మ, శ్రీదేవి, శ్రీజ్యోతి, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా మలేరియా అధికారిణి





## నెల్లూరుపాళెంలో ముమ్మర పర్యటన, నిశితపరిశీలన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతిశుక్రవారం(ఫ్రైడే)ను డ్రైడేగా పాటించే విషయమై ఈశుక్రవారం జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెంలో వాడవాడలా ముమ్మరంగా పర్యటించి నీటి నిల్వలను, లార్వాలను నిశితంగా పరిశీలించి సంబంధిత ఏరియా ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె గ్రామంలోని అన్ని ఏరియాల్లో పరిశీలించారు. నివాసాలమధ్య చెత్తాచెదారాలు పేరుకుపోయి ఉండడం, సైడు కాలువల్లో నీరు నిల్వ ఉండడం, వాటర్ డ్రమ్ముల్లో నీరు నిల్వ ఉండగా అక్కడ పరిశీలిస్తే లార్వా ఉండడాన్ని గమనించారు. ఆమె ఇంటింటా పర్యటించి తొట్టెలు, డ్రమ్ములు తదితరాల్లో నీటి నిల్వలను పరిశీలించి పలు సూచనలు చేశారు. నీరు నిల్వ ఉన్నందున లార్వా పెరిగి దోమల ఉత్పత్తి పెచ్చుపెరుగుతుందన్నారు. తద్వారా మలేరియా, చికెన్‌గున్యా తదితర వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. పాత డబ్బాలు, తొట్టెలు, టైర్లు, తదితర వాడుకలో లేనివాటిని వెంటనే తొలగించాలని ఆమె సూచించారు. ఇలాంటి వస్తువులు ఉంటే అందులో నీరు నిల్వ అవుతాయని, ఎడిస్ దోమలు ఉత్పత్తి అవుతాయని, వాటిద్వారా డెంగ్యు, చికెన్‌గున్యా, మలేరియా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని ఆమె పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అందుకే ప్రభుత్వం ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా ప్రకటించి అమలుచేస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని హుస్సేనమ్మ సూచించారు. కాలువల్లో, రోడ్లవెంబడి చెత్తాచెదారం లేకుండా మురుగునీరు నిల్వ లేకుండా ఆరోగ్య సిబ్బంది పరిశీలించాలని, సంబంధిత ప్రజలకు సూచనలు చేయాలని, ప్లాస్టిక్ డబ్బాలు, బ్యాగులు డ్రైనేజి కాలువల్లో వేయరాదని ఆమె సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఫ్రైడేను డ్రైడేగా తప్పకుండా పాటించాలని హుస్సేనమ్మ కోరారు. ఈకార్యక్రమంలో హెచ్‌యివో సిద్దం సుధాకర్, ఎంపిహెచ్‌ఏ జి.రవీంద్రారెడ్డి, ఏఎన్‌ఎం రాఘవరాణి, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శశి మేఘన జన్మదిన వేడుకలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అలహరిబి వెంకటేశ్వర్లు రాధిక కుమార్తె డాక్టర్ శశి మేఘన జన్మదిన వేడుకలను కావేరి గుంట గిరిజన కాలనీలో పేద గిరిజనుల మధ్య ఘనంగా నిర్వహించారు. పేదల మధ్య కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అనంతరం అక్కడ ఉన్న గిరిజనులకు అన్నదాన కార్యక్రమం బిస్కెట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. సమాజంలో గొప్పతనవంతులు పుట్టినరోజులు వాళ్ల గృహాల్లోను వారికి తగ్గట్టుగా కార్పొరేట్ విధంగా జరుపుకుంటారని కానీ డాక్టర్ అయ్యుండి పేదల మధ్య వారి తల్లిదండ్రులు పుట్టినరోజు ఈ విధంగా జరగడం ఎంతో సంతోషకరమని వారు తెలిపారు. మరి ఎన్నో జన్మదినాలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వారికి దేవుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కుటుంబ సభ్యులు శారద, ధీరతేజ వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ బాషా, రాయపాటి దిలీప్, తోట వెంకటేశ్వర్లు, నందిపాటి రమేష్, హరినాథ్, రాంప్రసాద్, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## కావలి సబ్ జైలు న్యాయ విజ్ఞాన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మండల న్యాయ సేవ అధికారిక చైర్మన్ ఆదేశాల మేరకు శనివారం లీగల్యడ్ మెంబర్ సాయిప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది సాయిప్రసాద్ మాట్లాడుతూ.. చెడు అలవాటులకు చుడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉండి మంచి ప్రవర్తనతో సమాజంలో గౌరవంగా జీవించాలని ఇక్కడ రిమాండ్ ఖైదీల ఉద్దేశించి మాట్లాడారు. నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని తెలిసో, తెలియకో చేసిన పొరపాట్లు తప్పి దినాలు సరిదిద్దుకొని సమాజంలో జీవన స్రవంతులు కలిసి పోవాలని అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత మరల తిరిగి రాకుండా ప్రయత్నం చేసి మంచి నడవడిక కలిగి సమాజంలో ఉన్నతి స్థితులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎల్ సిహెచ్ అశోక్ జైల్ సూపర్నెంట్ చిన్న సుబ్బయ్య, సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పట్ల జాగ్రత్తలు ఆవశ్యకం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధిపట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ఆదేశాలమేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ నియంత్రణ, నివారణా సంస్థల ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో సార్ట్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించారు. అవగాహనా ర్యాలీలు కూడా నిర్వహించారు. ఎల్‌యిడి వాహనం ద్వారా ఛాయాచిత్రాల ప్రదర్శనలు కూడా నిర్వహించారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధులు ఎలా సంక్రమిస్తాయి, ఈ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వారు వివరించారు. సమాజంలో ఎయిడ్స్‌వ్యాధిగ్రస్థులపట్ల ఎవరూ వివక్ష చూపరాదన్నారు. అందరు కలిసిమెలసి జీవించాలని వారు సూచించారు. ఎయిడ్స్, ఇతర సుఖవ్యాధులు, క్షయ గురించి వారు అవగాహన కల్పించారు. ముందుగా పాటించాల్సిన జాగ్రత్తలు, అనుమానాలుంటే చేయించుకోవాల్సిన వైద్యపరిక్షలు, వ్యాధి నిర్ధారణ అయితే చేయించుకోవాల్సిన వైద్య చికిత్సలు గురించి వారు వివరించారు. చెడువ్యసనాలు, డ్రగ్స్ వినియోగం వలన కలిగెడి అనర్ధాలను గురించి కూడా వారు వివరించారు. ఈకార్యక్రమంలో సార్ట్స్ స్వచ్ఛందసంస్థ సిబ్బంది సుస్మిత, సునంద, కవిత, నూర్జహాన్, సుగుణ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం మహొత్సవం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం పంచాయతీ వెంకట్రావు పల్లె గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శనివారం వైభవంగా సీతారాముల కళ్యాణం మహొత్సవం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వాళ్లకు విశేషాలు పూజలు అలంకరణలు నిర్వహించారు. అనంత రం మేళతాళాలతో స్వామివార్లను కళ్యాణ వేదికకు తీసుకొచ్చి ఆసీనులను చేశారు. అనంతరం శాస్రోక్తంగా కళ్యాణ తంతును నిర్వహించారు. గ్రామస్తులు కాయ, కర్పూర, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వార్లకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం లో భాగంగా నెల్లూరు అర్బన్, రూరల్ పరిధిలో శనివారం వెంగళరావు నగర్ సెక్టర్ పరిధిలోని వెంగళరావు నగర్ 2 అంగన్వాడీ కేంద్రంలో నెల్లూరు అర్బన్, రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ టి.అరుణ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభా ఐడి గురించి ఈసిసిఈ డే ప్రతి అంగన్వాడి సెంటర్లో ప్రతి నెల నాలుగవ శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే పిల్లలు నేర్చుకున్న ఆటలు పాటలు కథలు తల్లులు ముందు పిల్లల చేత చేయించడం మరియు పిల్లలు రాసిన వర్క్ షీట్లను తల్లులకు చూపించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషకాహారం లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ముందస్తు దసరా వేడుకలు ఏర్పాటు చేసి పిల్లలకు దసరా పండగ గురించి అవగాహన



కల్పించారు. బుడ్డీ మదర్స్(స్నేహితులైన తల్లులు) ఒకరి అనుభవాలు ఒకరు పంచుకోవడం ద్వారా స్నేహపూరితమైన వాతావరణ కలిగి ఉంటుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ.రాజేశ్వరి, ప్రధ్యయ్ టీం అశోక్ కుమారి, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు తల్లులు చిన్న పిల్లల తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో, యువతతో సంబంధిత పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అజితా వెజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భగస్వామ్యులు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మెగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# విద్యార్థులకు బట్టలు, పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ

**కావలి, మేజర్‌న్యూస్ :** మండలంలోని మార్కండేయపురం పాఠశాలలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు గ్రామస్తులకు బట్టలు, పండ్లు, తినుబండారాల పంపిణీ చేశారు. కావలి మండల యుటిఎఫ్ అధ్యక్షులు ముజీబ్ అహ్మద్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు పి.చెన్నక్రిష్ణయ్య మాట్లాడుతూ.. నిరుపేదల ప్రయోజనార్థం బట్టలు పండ్లు బిస్కెట్లను పంపిణీ చేసిన ముజీబ్ అహ్మద్, కుటుంబ సభ్యుల దాతృత్వాన్ని కొనియాడారు. మరో దాత బట్టలను వితరణ చేసిన తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయినీ వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను కీర్తించారు. మెడికో నఫీస, చిరంజీవి మహిర్‌లు ఉత్సాహంగా, ఉల్లాసంగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు ముజీబ్ అహ్మద్, చెన్న క్రిష్ణయ్య లు మాట్లాడుతూ, ఇష్టపడి కష్టపడి చదువుకుంటే ఉన్న స్థితి నుండి అత్యున్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. పిల్లలు చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. సెలవుల్లో గుంటలు, చెరువులు, సముద్రాల దగ్గరకి పిల్లలను పంపకుండా పెద్దలు జాగ్రత్త



వహించాలన్నారు. ప్రభుత్వం బాలబాలికల అభ్యున్నతి కోసం వేలాది రూపాయలు వెచ్చించి అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మార్కండేయ పురం గ్రామస్తులు బాల, బాలికలు పాల్గొన్నారు. దాతలకు ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు హర్షణీయం : ఆర్‌పీఐ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గతంలో ప్రభుత్వా అధికారులను నెల్లూరు జిల్లా నుండి ఆర్పిఐ పార్టీ కోరిన నేపథ్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాధికారులు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ప్రభుత్వానికి, నెల్లూరు జిల్లా ప్రభుత్వ



కష్టాన్ని దోపిడీకి గురికాకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తూ నెల్లూరు జిల్లాలో రైతుల కష్టాన్ని దోచేస్తున్న మిల్లర్ల ముసుగులో దళారి వ్యవస్థ మీద ఉక్కుపాదం మోపాలని జిల్లా అధికారులను వేడుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయం అని వారికి

అధికారులకు నెల్లూరు జిల్లా ఆర్పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం రైతుల తమ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు ఉపాధ్యక్షులు దుంపల సుబ్బారావు బత్తల మధుసూదన్ నంబూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ చైర్ పర్సన్‌కు ఉద్యోగులు అభినందనలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్‌గా 4 సంవత్సరాలు పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకొని 5వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు పలువురు జడ్పిటిసి సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జె.మోహన్ రావు, అన్ని విభాగాల కార్యాలయం సిబ్బందితో కలిసి కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ మాట్లాడుతూ.. ఈ నాలుగు సంవత్సరాలలో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల ప్రమోషన్లను, కారుణ్య నియామకాలు త్వరితగతిన భర్తీ చేసి అన్ని విధాలుగా జిల్లాను ముందడుగులో వుంచుటకు కృషి చేసిన చైర్ పర్సన్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలు పదవి కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు, ఉద్యోగుల అంశాలు అన్ని విధాలుగా నెరవేర్చుటకు సహాయ సహకారాలు అందించిన ఉమ్మడి జిల్లాలోని అందరు జడ్పీటీసీలకు, సీఈఓ మోహన్ రావుకు కార్యాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారత రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు సాధించాలి : సామాజికవేత్త మాలకొండ రెడ్డి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశ రాజ్యాంగ నిర్మాతలు స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న నవ సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరినారు దేశంలో పేదరికం నిర్మూలించి అవినీతికి తావులేని సమాజ నిర్మాణం కొరకు కృషి చేస్తూ మహాత్మా




గాంధీ కలలు కన్నా సమాజ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు అధికారులు పౌర సంస్థలు ప్రజాస్వామిక వాదులు స్వచ్ఛమైన పరిపాలన అందించడానికి వీరందరూ కృషి చేయాలని కోరినారు సమాజంలో పీడనలేని వివక్షతకు తావులేని అసమానతలు లేని సమాజ నిర్మాణానికి నిరంతరం కృషి చేయాలని కోరారు.

# గిరిజన మహిళ అనుమానాస్పద మృతి

- **అత్యాచారం చేసి ఆపై హత్య చేశారు..**
- **నీలం సొసైటీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలేఖ ఆరోపణ..**

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామంలో ఎస్టీ కాలనీకి చెందిన గిరిజన మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందిందని నీలం సొసైటీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలేఖ అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తాటిపర్తి గ్రామానికి చెందిన చిట్టేటి ప్రసన్న (24) అనే



గిరిజన మహిళపై అత్యాచారం చేసి ఆపై హత్య చేశారని ఆరోపించారు. మృతి చెందిన మహిళ కుటుంబీకులు తమను ఆశ్రయించడంతో తాము ఈ విషయమై విచారించామని తెలిపారు. బాధిత కుటుంబానికి నీలం సొసైటీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. సొసైటీ తరఫున తమ వంతు బాధ్యత గా ఆకుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, వారు ఇప్పుడు తల్లి లేని బిడ్డలుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి మహిళ అనుమానాదస్పద మృతి విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీల దృష్టికి తీసుకు వెళుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. గిరిజన మహిళ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

# ట్రేడ్ లైసెన్సుల బకాయిలు చెల్లించండి : నందన్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం ఆలిండియా మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి క్లినిక్, హాస్పిటల్స్ ట్రేడ్ లైసెన్సులు తప్పకుండా తీసుకోవాలని, బకాయిలు పూర్తిగా చెల్లించాలని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సభ్యులు కొన్ని సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకొని రాగా ఆయా సమస్యలపై సాధ్యాసాధ్యాలు పరిశీలించి పరిష్కరిస్తామని సభ్యులకు తెలియజేశారు. కొన్ని సమస్యలు కౌన్సిల్ వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని కమిషనర్ తెలియజేశారు. నగరపాలక సంస్థ పరిధిలో ట్రేడ్ లైసెన్సులు బకాయిలు 36 కోట్లు ఉన్నాయని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారని, ఇంకా నగరపాలక సంస్థ నుంచి ట్రేడ్ లైసెన్సులు పొందని వారు వెంటనే



ట్రేడ్ లైసెన్సులు పొందవలసినదిగా ఈ సందర్భంగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులకు తెలియజేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి,ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, డాక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరపాలి : ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శాసనమండలిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారితో వెంటనే చర్చలు జరపాలని శాసనమండలి సభ్యుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం శాసన మండలిలో సచివాలయం ఉద్యోగుల సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పరిస్థితి చాల దారుణంగా తయారైందని అన్నారు. వాలంటీర్లను తొలగించి ఆ పనులు అన్నింటిని సచివాలయ ఉద్యోగులతో చేయిస్తున్నారని దీంతో సచివాలయ ఉద్యోగులకు పనిభారం ఎక్కువైందన్నారు. రోజుకో సర్వే పేరుతో సచివాలయ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని దీంతో ఒత్తిడి, అధిక పని భారం తట్టుకోలేక సచివాలయ ఉద్యోగులు ఈ మధ్య కాలంలో రోడ్డు ఎక్కి 15 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. లక్షకి పైగా ఉద్యోగులు రోడ్డెక్కి నిరసన తెలియజేస్తుంటే ప్రభుత్వం వారిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ల పనులు అప్పగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులకు 2 నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అమలవుతున్న రికార్డ్ అసిస్టెంట్ కేడర్ ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కు మార్పు చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అన్ని విభాగాల వారీగా ప్రమోషన్ చానల్స్ ఏర్పాటు చేసి జిల్లాల వారిగా సీనియారిటీ జాబితా విడుదల చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## విజయలక్ష్మిదేవిగా భక్తులకు దర్శనం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామం వేదగిరి క్షేత్రం నరసింహకొండపై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. ఈ సందర్భంగా దసరాలలో ఆరోవ రోజు శనివారం ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి రోజున ఆదిలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మిదేవి విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా దేవస్థాన ముఖ్య అర్చకులు అర్చకం మాధవగిరి భాస్కరాచార్యులు కలశ పూజ, విశేష కుంకుమార్చన శ్రీ సూక్త హెూమం ఆదిలక్ష్మి అమ్మవారి ఉత్సవ మూర్తికి అభిషేకం నిర్వహించారు. విజయలక్ష్మి అలంకార సేవలో కార్యనిర్వహణాధికారి, అర్చకులు మాధవగిరి వెంకట అప్పళాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వెంకటేశ్వరరెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు వ్యవహరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులందరికీ తీర్ధ, ప్రసాదాలు వితరణ చేశారు. భక్తులందరికీ అన్న దానం పథకంలోని అన్న ప్రసాదాలు వితరణ జరిగింది. ఆదివారం ఆదిలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మి అలంకారములో దర్శనమివ్వనున్నారు.



## శ్రీ గజలక్ష్మిగా రాజరాజేశ్వరి అమ్మవారు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా శనివారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీ గజలక్ష్మి అలంకారం చేశారు. శ్రీ గజలక్ష్మి అలంకారంకు ఉభయకర్తలుగా పొట్టిపాటి ద్వారకనాథ్ రెడ్డి, ఛైర్మన్ అండ్ ఎండి నిప్పో వారు వ్యవహరించారు. అనంతరం సంపుటీకరణ చండీ హెూమం జరిగింది. సంపుటీకరణ చండీ హెూమం ఉభయకర్తలుగా అల్లం లక్ష్మి వ్యవహరించారు. శ్రీ సుందరేశ్వరస్వామి ఆలయం నందు శ్రీ లలితా కుంకుమార్చన / మహాన్యాసంకు ఉభయకర్తలుగా కొమ్మన తిరుమలేశ్వరరెడ్డి, లక్ష్మి శిరీష వ్యవహారించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పాలంకారంకు ఉభయకర్తలుగా కొలపర్తి వెంకట రమేష్ కుమార్, సువర్ణ లక్ష్మి వ్యవహరించారు. విశేష సంఖ్యలో భక్తులు ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వారు భక్తుల కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఏలూరు శిరీష మిగిలిన సభ్యులు ఏర్పాట్లను పర్య వేక్షించారు.

## లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు ప్రసన్న రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేయబడిన హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో కొలువైన అన్నపూర్ణ దేవి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు చేబ్రోలు వసంతరావు విజయలక్ష్మి వీణ వర్ష వర్ధన్ ఉభయ దాతలుగా వ్యవహరించారు. అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలోభక్తులకు దర్శనమిచ్చారు. అమ్మ వారికి ఉదయాన్నే పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు లలితా సహస్రనామార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అమ్మవారికి పల్లకి సేవ తదితర కార్యక్రమాలను జరిపించి లలితా త్రిపుర సుందరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. భక్తులు అమ్మవారిని కనులారా దర్శించి ఆమె సంపూర్ణ కృపకు పాత్రులు అయ్యారు.

## కిరణ్ కుమార్‌కి సివిల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పోస్టల్ కాలనీకి చెందిన నున్నా లక్ష్మీనరసింహ కిరణ్ కుమార్ సివిల్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్ సాధించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌వి యూనివర్శిటీ ప్రొఫెసర్ ఐవి.రమణారెడ్డి పర్యవేక్షణలో 'స్ట్రెంగ్త్ అండ్ డ్యూరెబిలిటీ అఫ్ ఫ్లయాష్ బేస్డ్ సెల్ఫ్ కంపాక్టింగ్ జిఓ పాలిమర్ కాంక్రీట్ విత్ ది అడిషన్ ఆఫ్ నానోసిలికా' అనే అంశంపై పరిశోధన చేసి పత్రాలను సమర్పించడంతో ఆయనకు యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రధానం చేశారని చెప్పారు. ఈ పరిశోధనలో భాగంగా ఫ్లైయాష్ ఆధారిత జియోపాలిమర్ కాంక్రీట్ అనేది సాంప్రదాయ పోర్ట్లాండ్ సిమెంట్‌కు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేయబడిన పర్యావరణ హితమైన కాంక్రీట్. దీని తయారీలో ఫ్లైయాష్ (ఒక పారిశ్రామిక వ్యర్థం) ప్రధాన బైండింగ్ మెటీరియల్‌గా ఉపయోగించబడుతుందని అన్నారు. దీనిలో సెల్ఫ్ కాంపాక్టింగ్ లక్షణాలు కలిపినప్పుడు, అది ఆటోమేటిక్‌గా తనకు తానే కాంపాక్ట్ అవుతుందని, అంటే శ్రమ అవసరం లేకుండా కూర్చిపోతుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ ప్రకటించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన అధ్యాపకులకు, తల్లితండ్రులు, కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా గైడ్ అయినటువంటి ప్రొఫెసర్ ఐ.వి.రమణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవార్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజులలితా త్రిపుర సుందరి దేవిగా ఆలయాల్లో అమ్మవార్లులను విశేషఅలంకరణలలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సంతాన లక్ష్మి ఆలయంలోఅమ్మవారు, పార్వతి పరమేశ్వర ఆలయంలో అమ్మవారిని లలితా త్రిపుర సుందరి దేవిగా, భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## శ్రీ రాజరాజేశ్వరి గా భువనేశ్వరి దేవి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి, భువనేశ్వరి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి నవావరణ పూజ, చండీ హెూమం నిర్వహించారు. ఈ అద్భుతమైన అలంకారాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. సాయంత్రం 7 గంటల సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు అని ఆలయ అధికారులు తెలిపారు.

## కాత్యాయని అలంకారంలో మానసా దేవి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో దసరా మహెూత్సవాలలో భాగంగా శనివారం ఆరవరోజు అమ్మవారిని కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా వరికుంటపాడు లోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని శ్రీ కామాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు కుంకుమార్చన సహస్ర దీపాలంకరణ అర్చన అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలను పలు రకాల పుష్పాలతోనూ విద్యుత్ దీపాలతోనూ సుందరంగా అలంకరించారు.